తెల్లవార్లూ వానకురిసినట్టే పరిమళం ! మఱిదేనిమీదకూ బమార నివదు" యంటూ ఆ చెట్టువంక తిలకించాడు.

వానిమీద వాని రిక్షామీద మహేంద్రరావు మీద ఎంత గొప్పగా క్రొంగ్రొత్త పువ్వులు రాలాయో చెప్పలేం. ఎన్ని రాలాయో లెక్కపెట్టలేం. ఎందుకు రాలాయో కనిపెట్టలేం !

.... .... .... .... ....

## సర్వమంగళ భద్రేశ్వరుని నిరాటంక ఇష్టావాప్తి

యుద్ధానంతరం శాంతి ఉంటుందని, సౌఖ్యము ఉంటుందని చాలా మంది యనుకున్నారుగాని, సర్వమంగళ భద్రేశ్వరునకు "శాంతములేదు, సౌఖ్యము" లేదు. సన్యసిస్తే మెఱుగని పించింది. ఇంట్లో పెద్ద జంఝాటన ఉందా యంటే అట్లాంటిది ఉన్నవాడుకాదు. జననివి తప్పిస్తే అతడు పోషించవలసిన మఱోప్రాణి ఈ లోకంలో లేదు సర్వమంగళ భద్రేశ్వరునకు.

తల్లిదండ్రు లితగ్గానికి ఇంత పెద్ద పేరుంచడంలో ఏకాభిప్రాయానికి వచ్చింది "సోమలింగం" సామెతనుగాకుండా. పిండం కడుపున బడ్డాకే ! తల్లి కలా వేవిళ్ళు పిల్లడి కిలా పేరూ యనుకోండి. ఏ కారణంచేతనో పుట్టేది మగశిశువు యనే నిర్ధారించుకున్నారు ఆ దంపతులు, వారిలో ఒకరికి నెల దప్పిందీ యని అనడంతోనే—మగవానికి నెల తప్పడమేమిటిలెండి—తప్పింది స్త్రీకే. కాని చిత్రమేమిటంటే, నిర్ధారించుకొన్నట్టు జరిగింది. జరిగినట్టుగానే యనుకొన్న నామధేయం ఉంచారు. "సర్వా ! సర్వమంగళా ! సర్వమంగళభద్రా ! సర్వమంగళ

భద్రేశ్వరా !"—ఎదిగే ఎదుగుతో పేరుకూడా క్రమశః పూరాగా వాడదొడగేరు.

ఇంత పొడుగు పేరు గలవాడు. ఒకరోజున తల్లెంత పిలిచినా పలుకలేదు. ఇంట్లోనే లేడు. వీధిలోకి వెళ్ళి గొంతు చించుకున్నా తల్లి కవిధితప్ప మఱొకటి ఎఱుకపడలేదు. అప్పటి కప్పుడే తండ్రి గతించి మూడేళ్ళయింది. తల్లి మఱి చేసేది లేక కొడుకుపేరు అంతా విడిచిపెట్టి. కొసముక్క తన ముక్కుపిరిగా " ఈశ్వరా ! ఈశ్వరా " యని లోలో అనుకోసాగింది.

" ఈశ్వరుడన్నవాడు యుద్ధానికి ముందేమన్నా ఉండి యున్నాదేమోగాని. యుద్ధానంతరం లేడు " యన్నట్టు ఆమెకు ఈ లోకంలో కనిపించలేదు.. ఆమె పరమేశ్వరా ! " యని అనుకుంది. " పరమేశ్వరా !" యన్నా అంతే ఆనింది భోగట్టా.

ఇంట్లో గోడలమీద యన్నీ అక్షరాలే. అంతా చదువే. సర్వమంగళ భద్రేశ్వరుడున్నన్నాళ్ళూను. కాని ఒక అక్షరం ఒకర్థం. ఒక అమ్మకయింది లేదు. ఒక అయ్యకు తెలిసిందిలేదు. నాడు కొడుకు కనబడకపోయినా కొడుకు వ్రాసిన గోడమీద్ది ముసద్దీగా ముసిలావిడకు తోచింది. వీరా వారా యని చదువు కొన్నవారిని పిల్చి, " ఏమిటా వ్రాసింది ? చదవండి " యని అడిగింది. " విరుద్యోగం " "విరుద్యోగం" "విరుద్యోగం" యని చదివారు. " ముమ్మారు చదివినా వేమారు చదివినా ఆ వొక్కమాటే వ్రాశా " డన్నారు.

" అయ్యో ! నా నాయన బి. ఎ. ప్యాసయినాడు. హిందీలో విశారదయినాడు. సంస్కృతంలో పంచ కావ్యాలు పఠించాడు. ఉర్దూ అలికాడు, ఓఢ్రం పులిమాడు, తమిళం

తోమాడు. మా నాయన బంగాళాభాష యతి క్షుణ్ణంగా కలిచాడు. మా అయ్యకు భరతనాట్య భంగిమాలన్నీ కరతలామలకాలే! బౌద్ధమత గ్రంధాలంటే యతి మోజు. "పాలీ" యంటే తన పాళీ చివరమోళీ యని అనేవాడు. ఇలాంటి నా నాయన ఇన్నాళ్లూ గోడలమీద వ్రాసింది ఈ వొక్క మాటేనా? "నిరుద్యోగం" అన్న పదమేనా? అయ్యో! నా తండ్రీ నీ చదువూ నీ నేర్పూ నీట గలిపేసి వెళ్ళిపోయినావా? నన్ను నీ కూడా తీసుకుపోక పోయినావా? నన్ను పోషించేవారెవరింక? అయ్యో! నిరుద్యోగమా! అయ్యో! నిరుద్యోగమా! నివ్వెక్కడ దాపరించేవే మా నాయనకు—మా నాయన ఇంకా పెళ్ళిచేసుకుంటాడనుకున్నాను—కోడలొచ్చి నాకు వండిపెడుతుంది యని అనుకొన్నాను—వాళ్ళకొక కాయగాసి నా కళ్ళు ఫలించకపోతాయా యని అనుకున్నాను—నా తండ్రీ! సర్వమంగళభద్రేశ్వరా!" యని అలా మూర్ఛబడిపోయింది ఆ వృద్ధురాలు—

మూగిన జనం ఏలా మూగారో అలాగే 'లా'కు 'ఏ'త్వం ఇచ్చి మాయమైపోయారు—నిజంగా ఆమెలో ప్రాణం లేదూ? లేకేం? ఉంది! ఉండీన్నీ ఆమెకు తెలిసిందికాదు ఆమె కుమారుని విషయమై! "ఈశ్వరా! పరమేశ్వరా!" యని అనుకొంటూ స్నానం చేసుకు, సాయించీ సాయించనట్టు మంచిమాట గావించుకు, ఆమె' పీధుచ్చుకు, ఊరువిడిచి, పేరులేని దానిలా "మా యీశ్వరుణ్ణి చూచారా?" యని అడుగుతూ లోకసంచారం చేయబూనింది. దాని పేరే భిక్షాటన! దాని పేరే వెదకులాట!

ఒకనాడు, ఒక బస్సులో, డ్రైవరుసీటు వెనుకకమ్మీ, తన సీటువెనుక కమ్మీ ఒకచేగా రెండో మెత్తమీద కూర్చుని

ప్రయాణంచేస్తూవున్నాడు సన్యాసివేషధారియై. కావిదుకూలం వేసుకు సర్వమంగళ భద్రేశ్వరుడు. ఆ సీటులోనే ఆ సన్యాసి ప్రక్కనే ఒకాయన వార్తాపత్రిక చదువుకుంటూ ఆసీనుడయి యున్నాడు. సర్వమంగళ భద్రేశ్వరుని తల్లి ఆదేబస్సు ఎక్కుతూ వార్తాపత్రిక చాటుగావడంచే కుమారుణ్ణి కానలేదు. బస్సు రంయని పోతూవుంది.

డ్రైవర్ను సన్యాసి అడుగుతాడు తాను వెనక్కు తిరిగి. "ఏమండీ! డ్రైవరుగారూ! బస్సు నడపడం ఎన్నాళ్ళల్లో వస్తుందండీ? తమకు నెలకు ఎంతజీతం ఇస్తారండి?" అని. డ్రైవరు "తమరు సన్యసించినా్న. ఇహలోకపు ప్రశ్నలు లౌకికంగా వేయడం నాకు ఆశ్చర్యంగావుంది" యని అన్నాడు. సన్యాసి "ఆశ్చర్యమెందుకు? నాకుమాత్రం పొట్టగడవొద్దు? ఎదో జీవనం నడవొద్దు?" అన్నాడు. ఈతల వార్తాపత్రిక పరిస్తున్నాయన, సన్యాసి నుద్దేశించి "స్వామీజీ! ఈ కర్మగతి కా్కరణం ఏమిటంటారు?" అని ఒక వార్త చూపించాడు. "సంగతి ఏమిటి?" యని అడిగాడు. స్వామీజీ ఇంకా డ్రైవర్నే కంటూ, చెవులుతోడి ప్రయాణీకుడికేసి వంచి. తోడిప్రయాణీకుడు "పదేళ్ళపిల్ల బెంగుళూరులో కారుకు అడ్డమడితే, అది ఎక్కడ చచ్చిపోతుందో యని కారు తప్పించి, నడిపిస్తే. ఆ కారు ఒక చెట్టున ఢీకొ్కని డ్రైవరు గియివరు అందరూ సఫాఅయినారట!" అన్నాడు తెనుగున. ముసలావిడి "నాయనా! మావాడూనా?" యంది అప్రయత్నంగా—సన్యాసి తల్లిని. వెంటనే ఇటు తిరిగి కన్నవాడై. "నేనిక్కడున్నానే అమ్మా!" అన్నాడు తల్లిని కావులించుకుంటూ — వారిద్దతిమధ్యా మ్యాన్ ఆయన నలిగి పోతున్నాడు అన్న సంగతికూడా మఱచి.

న్యూస్ఆయన తమరాకారులో ఉన్నారా ?" అని ప్రశ్న ! బస్సుడ్రైవరు " తమరిదా ఆ కారు ?" అని ప్రశ్న !

సర్వమంగళ భద్రేశ్వరుడు దేనికీ ఎవరికీ జవాబు చెప్ప కుండా, తల్లితోకూడాదిగి చక్కాపోయాడు.

దారిలో తల్లి కొడుకుతో " నీవు వెళ్ళిపోయాక, నీవు మన యింట్లో గోడలమీద వ్రాసింది ఏమిటో యని యడిగితే అందఱూ " నిరుద్యోగం, నిరుద్యోగం, నిరుద్యోగం ! అనే చదివారు ఏమిట్రా ?" యని అడిగింది. కొడుకు " అది నా ఆర్డర్ " అన్నాడు.

తల్లి "నీ ఆర్డరైతే ఆర్డరు క్రింద సంతకమూ, హోదా ముద్ర యవన్నీ వేసుకోరా ? పెట్టినాయనా !" అంది. కొడుకు " నెవర్ టూ లేట్ ! ఇప్పుడు వెడుతూనే క్రింద సంతకంచేసి పారేస్తాను, సర్వమంగళ భద్రేశ్వరా ! అని." " తారీఖు ?" "పుట్టిన తేదీ మై లిక్తా హూం !" అన్నాడు. తల్లి " హూం " అన్న కొడుకు ఊపిరికి ఉబ్బిపోతూ " తండ్రీ ! నీది పుట్టినప్పటి నుంచీ అదృష్ట జాతకమేరా ! ఆ తేదీయే, నీ పుట్టిన నక్షత్రమే, నీ సంతకంవెంట, నీ ఆర్డర్ మీద వుండవలసింది ! " అంటూ సంతృప్తితో తన పంచప్రాణాలు విడిచిపెట్టింది.

సర్వమంగళ భద్రేశ్వరుడు మఱి సన్యాసిగా వున్నా, మఱి బస్సు డ్రైవరైనా, మఱి ఆక్షేపణ పెట్టేవారుగాని అటంక పెట్టేవారుగాని ఈ ఈరేడులోకాలా లేరు !

.... .... .... .... ....

## బి ర న్ బె ర్తు

మొదటి తరగతి టిక్కెట్టు కొనుక్కుని బెర్తు అనే మెత్తను ప్రత్యేకించుకున్నా. యీ రోజుల్లో లా భ ం లే దు అంతా